హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## హిమజారమణ

# యవ్వనరేఖ

మోహనరావుకి భార్య పోయి చాలా ఏళ్ళయింది. కూతురికి పెళ్ళయి అత్తింటికి వెళ్ళిపోయింది. ఒక్కగానొక్క కొడుకు రాజా స్టేట్స్‌లో చదువుతున్నాడు.

అనుకోని పరిస్థితుల్లో మధ్యతరగతి కుటుంబంలోంచి వచ్చిన జయను రెండో పెళ్ళి చేసుకున్నాడు మోహనరావ్. వ్యాపారంలో ఆదాయం లక్షల్లో వుంటుంది. తనకు చేదోడూ, వాదోడూ కావాలి. అందుకే జయను చేసుకున్నాడు.

ఓ చల్లని సాయంత్రంవేళ జయ్ర పక్కన చేరి న్నాడు—

''చూడు జయా... నా వయసేమిటీ? నీ వయసేమిటీ? నిజం చెప్పు పేదరికంవల్లనే కదూ నువ్వు నన్ను ఇష్టం లేకపోయినా చేసుకుంది'' సూటిగా అడిగాడు.

''జరిగిపోయిన సంగతి ఎందుకండీ? వయస్సుల్లో భేదమున్నా మనసులు కలిశాయి. మహా అయితే నాకన్నా ఓ ఇరవై సంవత్సరాలు పెద్ద అంతేగా?'' మోహనరావు కళ్ళలోకి చిలిపిగా చూస్తూ అడిగింది.

అతను లేచివచ్చి ఆమె రెండు భుజాల చుట్టూ చేతులు వేశాడు. ఆమె మృదువుగా తన చేతుల్ని అతని ఛాతీపై సుతారంగా వీణ మీటినట్లు రాసింది.

మోహనరావ్ నరాల్లోకి విద్యుత్ నదిలా ప్రవహించింది ఆమె సున్నితమైన కరస్పర్శతో


''జయా! నేను గిల్టీగా ఫీలవుతున్నాను. ఒక్కోసారి నిన్ను చేసుకుని నీ జీవితాన్ని నాశనం చేశానేమో! అనిపిస్తుంది''

''ఇందులో మీరు నాశనం చేస్తున్నదేమీ లేదు. మీది ఒట్టి భ్రమ. నాకై నేను మనస్పూర్తిగా మీ సాహచర్యాన్ని కోరుతుంటే మీకెందుకా అనవసరపు ఆలోచన?''

మోహనరావు మనసు ఓ వంక తటపటాయిస్తున్నా మరోవంక ఎన్నో సంవత్సరాల తర్వాత స్త్రీ స్పర్శను పొందుతున్నందుకు మనసెంతో ఉల్లాసంతో ఊగిపోతోంది.

అందులోనూ జయలాంటి పర్సనాలిటీగల అందగత్తె. మంచి వయసులో వుంది. పళ్ళెంలోని మిఠాయిలవంక చూస్తున్న పసివానిలా చూశాడు. జయ కళ్ళలోకి చూస్తూ ''ఏమో! జయా, నాకదోలా వుంది'' అన్నాడు. ''నేను మీకు ఒక్క విషయం స్పష్టం చేయతలచుకున్నాను. నేను మీ ఆస్తికోసం మాత్రం మిమ్మల్ని పెళ్ళి చేసుకోలేదు''

''ఆస్తికోసం ఏ ఆడదీ కావాలని తన జీవితాన్ని, యవ్వన సుఖాన్ని త్యాగం చేసుకోదు. కాకపోతే మీ ఇంటి పరిస్థితులు నన్నిలా ఒప్పించేశాయని నాకు తెలుసు. నిజంగా నువ్వు చాలా తెలివిగల పిల్లవి'' నవ్వుతూ చూశాడు ఆమెవైపు. బొడ్డుక్రిందకు జారిపోయినా పట్టించుకోకుండా మెలికలు తిరిగిన నడుముతో రెచ్చగొట్టే ఆ రెంటితో పిచ్చెత్తించేట్లుగా వుంది జయ




పెద్దలకు మాత్రమే

వెన్నెలరాత్రి... చల్లగా మన్మధుని భస్మంలా మంచు కురుస్తోంది

డాబాపైన జయ పరచి సిద్ధం చేసిన మెత్తని పరుపు కోసిపెట్టిన తెల్ల మబ్బుతునకలా వుంది. ఆ ప్రక్కనే పళ్ళెంలో అమర్చిన పాలూ, పళ్ళూ, పూలూ... నాగుపామును ఆడించే నాదస్వరంలా కోరికలను రెచ్చగొట్టే లాక్కొచ్చేవిగా వున్నాయి. పైన చుక్కలను పొదుగుతున్న ఆకాశం జరీపువ్వులున్న తెల్లచీరలా వుంది. మోహనరావ్‌కి ఈ మధ్య ఆ విషయంపై అసలు ధ్యాసే లేదు. జయను చేసుకున్న దగ్గరనుంచీ తనలో తనే తన సామర్థ్యంపైన తనకే కొంత నమ్మకమూ, మరికొంత అపనమ్మకమూ సతమతమై న్నాడు. జయ నిశ్శబ్దంగా పరుపుమీద పడుకుంది. మోహనరావ్ కొంత అస్తవ్యస్తమైన మనసుతో అటు ఇటు జరుగుతూనే బోనులో పులిలా తిరుగుతున్నాడు. ఆమె వేడిగా నిట్టూర్చి పక్కపై అటుఇటూ దొర్లింది. సన్నగా మూలిగింది. ఆ ధ్వనిలో కోటి కోర్కెల పిలుపు. ఆమె నిట్టూర్పులు అతనిలో బాకులై దిగబడుతున్నాయి. అతని మనసు మరుగుతున్న నీరులా వుంది. ఓ పావుగంట గడిచింది.

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ రెండవ పేజీ
చదువుతున్నారు



"ఎంత సేపలా... రండీ..." అంటూ ఒళ్ళు విరుచుకుంది. మోహనరావు వచ్చి పడుకున్నాడు.

అతనిపై చేతులువేసి చల్లగా నిమిరి... వెచ్చగా హత్తుకుని మత్తుగా ముద్దుపెట్టుకుంది. అప్పుడే అంటుకున్న పెట్రోల్ పీపాలా జయ వేడిలో వేగిపోతోంది.

గడ్డకట్టుకుపోయిన మంచముద్దలా మోహనరావ్. అతని మనసు ఆత్మన్యూనతలోకి చొచ్చుకుపోయి... కుమ్మరిపురుగులా తొలుస్తూ... తను వయసు మళ్ళి... ఆమె వయస్సులో పొంగి... తను ఆమెను సుఖపెట్టలేదు. ఓడిపోతున్నాడు... ఓడిపోతున్నాడు. ఆ క్షణంలో తను చచ్చిపోతే ఎంత బాగుండుననుకున్నాడు బాధతో. "ఇటు చూడండి" అంటోందామె మరింత కవ్వింపుగా. అతను చూడలేదు. చూడలేకపోతున్నాడు.

శరీరం అంతా కంపించిపోతూ విపరీతంగా పట్టిన చెమట వలన చల్లారిపోతున్నాడు.

ఆమె మన్మధ యజ్ఞంలో దహించుకుపోతోంది.

స్వాభిమానం దెబ్బతిని... వెయ్యాలనుకున్నా ఏమీ . వేయలేని న్యూనతాభావనలో తనను తానే తిట్టుకుని, తనలో తనే నలిగి నలిగి... ఆ రాత్రి అంతే... ఆ రాత్రేకాదు... చాలా రాత్రులు అలాంటివే.

"మీతో చెప్పకుండా నేనో ప్రోగ్రాం ఏర్పాటు చేసాను. మీరు కాదనకూడదు" మోహనరావు వెనుకనుండి భుజాలమీద చేతులు వేస్తూ చెప్పింది జయ.

"చెప్పు..." అన్నాడు నిర్లిప్తంగా.

"మనం రేపు కార్లో రామప్పగుడి దగ్గరకు వెళ్తున్నాం"

"అతని ఒళ్ళు ఝల్లుమంది. కానీ వద్దనలేదు. వద్దంటే తనంతట తానే భయపడి... ఓటమిని అంగీకరించలేదు"

"థాంక్యూ..." చెప్పి గట్టిగా ముద్దుపెట్టుకుంది. ఆమె సంతోషం పసిపిల్లలా వుంది.

మర్నాడు ఇద్దరూ బుల్లి మారుతీకారులో రామప్పకు వెళ్ళారు. కావల్సినవన్నీ పాలూ, స్వీట్సూ... పళ్ళూ... అన్నీ సిద్ధం చేసిందామె.

మోహనరావే స్వయంగా డ్రైవ్ చేశాడు.

రామప్ప దేవాలయం చుట్టూ అన్నీ శృంగారభంగిమలు ఒలకబో



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**

సే నగ్న విగ్రహాలు... చాలా మటుకు వివిధ రతిభంగిమలు. అంతా రసతప్తతతో... కవ్వింపు... మన్మధసామ్రాజ్య తాండవ విశ్వరూప పరిషత్తు.

ఆమె గాలిని నింపుకుంటున్న రబ్బరు బుడగలా కోరికలను పీల్చుకుని పొంగిపోతోంది. అతనిలో ఆత్మన్యూనత కొద్దికొద్దిగా విడిపోతున్న అనుభూతి. ఆ ఆహ్లాదకరమైన వాతావరణంలో తనలో మళ్ళీ పూర్వపు శక్తి ఏదో వచ్చి చేరిపోతోంది.

చుట్టూ అక్కడక్కడా వలుచగా వున్న పదుచు జంటలు ముచ్చట్లాడుకుంటూ నవ్వుతూ తుళ్ళుతూ చిన్నపిల్లల్లా కేరింతలు కొడుతున్నారు.

కానీ తామిద్దరి మధ్య వయసు భేదం... అతని ముఖం ఎండిపోయిన ఆకులా అయిపోతున్నాడు.

అప్పుడు కురిసాయి మన్మధుడు చల్లిన జల్లుల్లా చినుకులు. మేఘాలు వురిమి, వురిమి వర్షం పెద్దదైంది. జనం ఎక్కడివాళ్ళక్కడ పరుగెత్తి...

జయా...

మోహనరావులిద్దరూ గబగబా కార్లోకెక్కి కూర్చున్నారు. వర్షం ఎక్కువవుతోంది.

బయటంతా చల్లగా... జివ్వుమనిపించే చలిగాలులతోకూడిన వర్షం. ఎదురుగా నగ్నశిల్పాలు... మధుర ఊహాలు.. జయ అతని చూపుల్లో చూపు నిలిపింది. సగం తడిసిన ఆమె చీరను గబగబా లాగి జాకెట్‌లోంచి ఉబికి తన్నుకువస్తోన్న ఆ రెంటినీ పట్టేశాడు.

మోహనరావులో కొత్త శక్తి, కొత్త ప్రదేశం... కొత్తవాతావరణం ... విపరీతంగా తన్నుకొస్తోన్న కోరికల వెల్లువ. తన వయసులో పది హేనేళ్ళు తగ్గిపోయినట్లు... అంతే... ఆమె ఊహించనయినా లేదు అతనంతగా విజృంభిస్తాడని. నిజంగా ఎంత హాయి. సుఖాల శిఖరం చేరుకున్న విజేతలా అతనిలో ఇప్పుడు చెదరిపోని ఆత్మవిశ్వాసం. అదే ఆమెక్కావాల్సింది. అందుకే ఆమె ఆ ప్రదేశాన్ని ఎన్నుకుంది!

–వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్

*

*